# దివ్యాంగుల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, పక్కన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

చిగురుమామిడి, అక్టోబర్ 1: దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) శివారులోని శుభం గార్డెన్స్‌లో ఆదివారం నియోజకర్గ స్థాయి దివ్యాంగుల సమావేశానికి ఆయన ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్, దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు పింఛన్ రూ.4.016 ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో భారీ సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి కరువును పారదోలుతున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ఏటా 10వేల మంది డాక్టర్లను తయారు చేస్తున్నామని చెప్పారు. ఇన్ని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఒక్కో దివ్యాంగుడు మరో నలుగురితో కారు గుర్తుకు ఓటు వేయించాలని పిలుపునిచ్చారు.

### దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

నియోజకవర్గంలోని దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. సదరం సర్టిఫికెట్ ఉన్న వారందరికీ త్వరలోనే పింఛన్ వస్తుందన్నారు. నియోజకవర్గంలో 11,800 మంది దివ్యాంగులకు నెలకు రూ.4,73,88,800 పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులకు దేవుడు శాపం పెడితే సీఎం కేసీఆర్ ఆదరిస్తున్నాడని పేర్కొన్నారు. వొడితల సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ గెలుపులో దివ్యాంగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ, సిద్దిపేట జడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్ చైర్మన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీలు మానస, మాలోతు లక్ష్మి, కొక్కుల కీర్తి, ప్రభాకర్‌రెడ్డి, అనిత, స్వప్న, జడ్పీటీసీ భూక్యా మంగ, గీకురు రవీందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, ఎండీ అన్వర్, ఆవుల మహేందర్, పెసరు సాంబరాజు, దివ్యాంగుల సంఘం నాయకులు రాజిరెడ్డి, అన్న సమ్మయ్య, రాజశేఖర్‌రెడ్డి, రాజు, తిరుపతిరెడ్డి, సత్యం, సరిత, వెంకటేశ్, రాములు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులకు అండగా సర్కారు

- మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి
- ఇల్లందకుంటలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ



లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

ఇల్లందకుంట, అక్టోబర్ 1: గౌడ కులస్తులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటున్నదని మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాటివనంలో రూ. 28 లక్షలతో చేపట్టే ఎల్లమ్మ ఆలయ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండలి విప్ మాట్లాడుతూ, గౌడ కులస్తులకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. తాటివనంలో కల్లు విక్రయించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి మూడోసారి కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు ఆరు నెలల్లో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన దుబాసి మొగిళి, వొల్లాల స్వామికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఇక్కడ ఎంపీపీ పావని-వెంకటేశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఎంపీటీసీ విజయకుమార్, మాజీ ఎంపీటీసీ రాంస్వరణ్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు రావుల శివకుమార్, ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు కందాల సదానందం, దేవేందర్, లక్ష్మణ్, తిరుపతి, రంజిత్, రవీందర్, రమేశ్, వెంకటేశ్, ఎం దేవేందర్, వార్డు సభ్యులు, రాజబాబు, రమేశ్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు విక్రమ్‌గౌడ్, నాయకులు రాంరెడ్డి, రాకేశ్, సదయ్య, రత్నాకర్, తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

- రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం, అక్టోబర్ 1: తెలంగాణలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. ఎల్ఎండీలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం మండలంలోని కరీంపేట్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు సుమారు 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే రసమయి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ విజన్‌కు ఆకర్షితులైన యువత బీఆర్ఎస్‌లో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ, మేమంతా 'మీ వెంటే ఉంటాం.. మీ గెలుపు కోసం కృషి చేస్తాం..' అంటూ ఎమ్మెల్యే రసమయికి హామీ ఇచ్చారు.. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రవీందర్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

## రవీందర్‌కు నివాళి

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 1: ఆర్టీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ హుజూరాబాద్‌కు చెందిన జె రవీందర్ ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన నివాసానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ వెళ్లి రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణగౌడ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు, పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు గందె శ్రీనివాస్, శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, బీఎస్ ఇమ్రాన్, సమ్మయ్య, సమ్మిరెడ్డి ఉన్నారు.

# కాల్వ నర్సయ్య యాదవ్ సేవలు మరువలేనివి



గొర్రెల పెంపకందారుల సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తదితరులు

- యాదవుల, వెనుకబడిన వర్గాల కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- గొర్రెల పెంపకందారుల, మహిళా సంఘాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 1: గొర్రెల పెంపకందారుల సంఘం, యాదవుల అభివృద్ధికి కామ్రేడ్ కాల్వ నర్సయ్య యాదవ్ చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ కొనియాడారు. మండలంలోని బొమ్మకల్‌లో ఏర్పాటు చేసిన కాల్వ నర్సయ్య యాదవ్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం గొర్రెల పెంపకందారుల, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల కోసం పని చేసిన గొప్ప వ్యక్తి నర్సయ్య యాదవ్ అని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నర్సయ్య యాదవ్ తనకు మంచి మిత్రుడని గుర్తు చేశారు. గొర్రెల కాపరుల సంఘ భవనం నిర్మాణం పూర్తయి తర్వాత కాల్వ నర్సయ్య పేరిట ప్రత్యేకంగా హాల్ నిర్మించాలని, అందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో బొమ్మకల్ శ్రీకృష్ణ గొర్రెల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు కాల్వ మల్లేశంయాదవ్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ యాదవ్, ఓదెలు యాదవ్, సాయిల శివయ్య, కాల్వ అశోక్, దాది సుధాకర్, ఉపసర్పంచ్ సత్యనారాయణ, తోట కిరణ్, సదానందం యాదవ్, రవీందర్ యాదవ్, శ్రీనివాస్, మల్లేశం, శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, జగన్‌పటేల్, గోష్కి శంకర్, మలయ్య, జక్కినిపెల్లి శంకర్, కాల్వ నర్సయ్య కుటుంబ సభ్యులు,బూస సంపత్, కాల్వ శ్రీనివాస్, వేముల బీరయ్య, శంకర్, కొమురయ్య, ఐలయ్య, కనకయ్య, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి, అక్టోబర్ 1: వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి, గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రజలను కోరారు. రాగంపేట గ్రామంలో పల్లె దవాఖాన, వైకుంఠధామం, సీసీ రోడ్లు, ముదిరాజ్, పద్మశాలీ, యాదవ సంఘ భవనాలను ఆదివారం ఆయన ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు సర్పంచ్ మామిడి లత-రాజేశం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. నియోజకవర్గాన్ని రూ. 1800 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెబుతారని, ప్రజలు నమ్మవద్దని సూచించారు. వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేస్తలేరని నిలదీయాలన్నారు. రాగంపేటను మూడు కోట్లతో అభివృద్ధి చేసినటుల తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. గ్రామంలోని మహిళలందరూ బీఆర్ఎస్‌కే మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, సర్పంచులు మామిడి లత-రాజేశం, గుంట రవి, పెద్ది శంకర్, గుడిపాక సురేశ్, కోలపురి తులసమ్మ, లింగంపల్లి లావణ్య, ఆర్బీఎస్ జిల్లా సభ్యుడు మచ్చ రమేశ్, కొండగట్టు దేవస్థానం బోర్డు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్, మండల కోఆప్షన్ సభ్యుడు పాష, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గోపు శ్రీనివాస రెడ్డి, మధు, దుబ్బాక మల్లేశం, ఉస్కెమల్ల మధు, కుందేళ్ల బాలకిషన్, గజ్జల శంకర్, జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, గసికంటి కుమార్, శ్రీకాంత్, రమేశ్, సదాశివరెడ్డి, మల్లేశం, రావణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్